


రైలు ఏదో చిన్న స్టేషనులో ఆగింది. యథాలాపంగా ప్లాట్‌ఫారం మీద అటూయిటూ తిరుగుతున్న మనుష్యుల్ని చూస్తోన్న శారద దృష్టి యిద్దరు వ్యక్తులమీద నిల్చింది. వాళ్ళిద్దరూ ఆమెవేపే అదోలా చూస్తూ, నవ్వుకొంటూ ఏదో మాట్లాడుకొంటున్నారు. అదేమిటో తెలీకపోయినా వాళ్ళు తన గురించే మాట్లాడుకొంటున్నారేమోనని అనుమానం వచ్చిందామెకు. వెంటనే తన అనుమానానికి నవ్వుకూడ వచ్చింది. కనిపించే నవ్వులూ, వినబడని మాటలూ ఆమెలో కోపాన్నీ, ఉక్రోషాన్నీ కూడ రేకెత్తించాయి.

వాళ్ళవేపునుండి దృష్టి మరల్చి ప్రక్కకు చూసిన శారద వులిక్కిపడింది. ఆ మె వం కే పరీక్షగా చూస్తున్న పోలీసు యిన్‌స్పెక్టరు కన్పించారు. ఆ కంపార్టుమెంటులోని ప్రతిస్త్రీని పరకాయించి చూస్తోన్న యిన్స్పెక్టర్ శారదను కూడా వీక్షించి చూశాడు. ఆ క్షణంలో శారద మనస్సు భయంతో మెలికలు తిరిగింది.

పెదవి విరుస్తూ ముందుకు సాగిపోతూన్న యిన్‌స్పెక్టర్, ఎవరో అడిగిన ప్రశ్నకు, "మా దొరగారి భార్యాపిల్లలూ" యీ ట్రైనుకే వస్తున్నారని జవాబు వచ్చిందట. ఆయన క్యాంపు వెడుతూ వన్ను

కిందిరా" అని చెప్పిన [illegible] తెలీకుండానే నిట్టూర్చింది.

"హమ్మయ్య! రక్షించావ్ భగవాన్!" అనుకొంది నుదుటిమీది చెమట తుడుచుకొంటూ. అందరూ తననే చూస్తున్నారనీ, తనగురించే మాట్లాడుకొంటున్నారనీ ఫీలవడం ఏమంత బాగోలేదు అనికూడ అనుకొంది.

ట్రైను కదలడంతో అంతవరకూ, ప్లాట్‌ఫారం మీద పచార్లు చేస్తోన్న వేణు లోపలికి వచ్చి ఎదుటి బర్త్‌మీద కూర్చున్నాడు.

"అతనేలా అంతనిర్భయంగా తిరగగల్గుతున్నాడో! తనెందుకిలా అర్థంపర్థంలేని ఆలోచనలతో భయపడటం? చేసినపని తప్పని తాను ఫీలవుతున్నందుకా! అదే పనిచేసిన అతనేలా మామూలుగా వుండగలిగాడు ?—

ఆలోచనలతో తల బరువెక్కినట్లనిపించింది. అంతవరకూ చల్లగావున్న గాలి చలిగా వున్నట్లనిపించింది. కిటికీ తలుపుని దించబోతున్న శారదకు 'టా! టా' చెబుతూ నిల్చొనివున్న ఆ కుర్రాళ్ళిద్దరూ కన్పించారు. తనలోతాను నవ్వుకుంటూ, ఏదో అనుమానం రాగా చెంపల్ని తాకి చూసుకుంది. వేడిగా వున్నట్లనిపించింది.

ఆలోచనల్నుండి తప్పించుకోడానికని బెర్తుమీద పడుకొంది. మూసివున్న ఆమెకళ్లముందు నర్తించబోయిన గతం, ఆమె మనస్సు అందుకు సుముఖంగా లేకపోవడంతో తన ప్రయత్నం మానుకొంది.

*   *   *

"శారదా!"

ఉరిమినట్లుగా విన్పించిన పిలుపు విని, భయంతో దిగ్గునలేచి కూర్చుంది శారద. ఎదురుగా తనవంకే పరీక్షగా చూస్తోన్న మురళి కన్పించాడు. అతని పెదవులపై వెలుగుతూన్న చల్లని చిర్నవ్వు చూస్తూ ఆమెకు తెలీకుండానే వెచ్చని కన్నీటిని, మెత్తటి చెంపలపైకి వర్షించసాగాయి ఆమెకళ్ళు. అతని కళ్ళల్లోని వెలుగుని చూడలేక రెండు చేతుల్తోనూ ముఖం కప్పుకొంది.

ఆ చేతుల్ని మృదువుగా విడదీస్తూ, "ఎక్కడకు శారదా! నీ ప్రయాణం" అని నెమ్మదిగా అడిగాడు. అతని ముఖంలోని నిర్మలత్వం ఆమెను మూగదాన్నిగా చేసింది.

"ఎంతదూరమిలా నన్ను తప్పించుకొని పారిపోదామనుకొంటున్నావ్! నానుండి దూరమైనా నా స్మృతులనుండి గానీ, నీ గతాన్నుండిగానీ నిన్ను నీవు దూరం చేసుకోగలవా?"

"జవాబు చెప్పు శారదా! నీవు నన్నుదూరం చేసుకోవాలన్నా, నేను నిన్ను దూరంచేసుకోలేక నిన్ననుసరిస్తూ యిలా వచ్చాను. నామీద నీకు యిష్టం లేకపోతేఆమాటే నిష్కర్షగా చెప్పు."

అప్పటికి శారద మౌనంగానే వుంది.

"చెప్పలేక పోతున్నావ్‌కదూ! అదీ నిజమే! ఎక్కడికి వెళ్ళాలో నీకే తెలీనప్పుడు నాకు మాత్రం ఏం చెప్పగలవు. ఆవేశంలో చేసుకున్న నిర్ణయం నిన్ను ఏ బాటకు నడిపించింది. ముందూ వెనుకా ఆలోచించ

అంతా వేణుతో కలసివెళ్ళావ్. ఇలా రావడాన్నేమం టారో తెలుసా, లేచిపోవడం అంటారు. దీని పర్య వసానం ఏమవుతుందో ఆలోచించావా?"

శారద ముఖం భయంతో రంగులు మారింది.

"సంఘంలో నీకున్న హక్కుల్నీ, గౌరవాన్నీ పోగొట్టుకోవడమేకాక, యింతటి విశాల ప్రపంచంలో స్థిమితంగా వుండేందుకు చోటుకూడా లేకుండా చేసుకుంటున్నావ్. నిన్నే ప్రాణంగా ప్రేమిస్తూన్న నన్ను వదిలిపోతున్నావ్. ఒకవేళ సంఘంతో సంబంధం లేకుండా జీవించగలవనుకొంటున్నావా! అదిచాలా అసాధ్యం."

ఏదో చెప్పడానికి నోరు తెరిచింది శారద కానీ ఫలితం లేకపోయింది.

"నీవు నాకేమీ చెప్పక్కరలేదు శారదా! నీ భవిష్యత్తు గురించి బాగా ఆలోచించి చెబుతున్నాను. ఇంటి దగ్గరవుండగా నీకున్న స్వేచ్ఛ యిప్పుడేది? నీచుట్టూ చూడ్డానికే భయం. ప్రతివ్యక్తీ నిన్ను వేలెత్తి చూపినప్పుడు, నిన్ను చూసినవ్వినప్పుడు నీవేమైపోతావ్? టిక్కెట్‌లేని ప్రయాణీకుడి పరిస్థితిలో వుంది ప్రస్తుతం నీస్థితి. వూరికే అలా భయపడకు."

శారదా సాలోచనగా అతని వేపు చూస్తూ మౌనంగా కూర్చుంది.

"ఆలోచనల్తో అవసరమైన ఆలస్యం చేయకు. నలుగురి నోళ్ళలో పడి నానకముందే యింటికి పోదాం లా!" అంటూ ఆమెను తలుపు దగ్గరకు తీసికెళ్ళాడు

"అయ్యో రైలు వెడ్తూంటే ఎలా దిగుతావుండీ" భయంతో అతన్ని వెనక్కు లాగింది శారద.

"ఫరవాలేదు శారదా" అంటూ అతను ముందు దిగిపోయాడు.

భయంతో వో క్షణంపేవు కళ్ళు మూసి తెరిచింది శారదా. తాననుకొన్నట్లుగా మురళి చనిపోలేదు. "దిగుశారదా!" అంటూ రైలు వెంట పరిగెత్తున్నాడు. రైలు దిగబోయిన శారద కాలుజారి పడిపోయింది. "శారదా!" అంటూ వెర్రికేక పెట్టాడు మురళి.

* * *

మెలకువ వచ్చిన శారద నెమ్మదిగా కళ్ళు తెరిచింది. కళ్ళుమండుతూన్నట్లన్పించింది. కిటికీ తలుపు పైకెత్తి బైటకు చూసింది. చల్లటిగాలి రివ్వునవచ్చి ఆమెను తాకింది. నరాలన్నీ జివ్వుమన్నాయ్. తనకు వచ్చిన కలనూ తను చేసిన పనినీ గుర్తుకు తెచ్చుకొని ఆమె వణికిపోయింది.

ఆలోచనల వేడిచేత ఉడికిపోయిన శరీరాన్ని అదుపులో పెట్టుకోడానికి ప్రయత్నిస్తూ పెట్టె లోంచి లెటర్ పాడ్ తీసింది.

'వేణూ!

నా మనస్సు మార్చుకొని తిరిగి యింటికి వెళ్ళిపోతున్నాను. మళ్ళీ నన్ను చూడ్డానికిగానీ, నాకు కనిపించడానికి గానీ ప్రయత్నించకు.'

రైలు కొవ్వూరు స్టేషనులో ఆగింది. ఆ కాగితం అతని తల దగ్గర వుంచి సూట్‌కేసు పట్టుకుని ఆ స్టేషనులో దిగింది శారద. పావు గంట తర్వాత తిరిగి ప్రయాణం చేస్తోన్న ట్రైనులో వేణు నిద్రపోతూనే వున్నాడు.

* * *

టి. సి. చేతిలో టిక్కెట్టు పెట్టి బైటకు నడిచింది. దూరంగా రోడ్డు మీద మెర్క్యురీ లైటు వెలుగుతోంది. అర్ధరాత్రి, క్రొత్త వూరు. ఒంటరి ఆడది. తొందరపడి చేసిన పొరపాటుని దిద్దుకునే ప్రయత్నంలో ఆమె పరిస్థితి గంధ్రగోళంగా తయారైంది. ఆ వూళ్ళో దిగడమైతే దిగింది కానీ, ఎక్కడికి వెళ్ళాలో యేం చేయాలో ఆమెకు తోచడంలేదు. 'తిరిగి యింటికి వెళ్ళిపోతే ఇంత తెలివి తక్కువగా ప్రవర్తించి తిరిగి యింటికి వెళ్ళడమా! అమ్మో! వెళ్ళక తను చేయగలిగిందేముంది మురళి తనను మామూలుగా అదివరకటిలా ఆదరిస్తాడా! అనాదరణ ఎదురైనా తను భరించక తప్పదు"

"అమ్మగారూ! ఎక్కడికి వెళ్ళాలి?"

తల తిప్పి చూసింది. చేతిలో చెర్నాకోలు, గళ్ళ లుంగీ, ఎర్రటి లాల్చీ, నోట్లో బీడీ, రేగిన జుత్తు. భయంకరంగా కనిపించిన జట్కా బండి వాణ్ణి చూడగానే భయంతో వొళ్ళు ఝల్లుమంది. గొంతు పొడారి పోయి దాహం అవుతున్నట్లనిపించింది. మాట్లాడకుండా ముందుకు వెళ్ళబోయిన శారద, వస్తూన్న కారు హెడ్‌లైట్ల కాంతి మీద పడ్డంతో ఆగి, ప్రక్కకు తప్పుకొంది.

ఆకారు తిన్నగా శారద వున్న దగ్గరికే వచ్చి ఆగింది తలుపు తెరుచుకొని దిగిన వ్యక్తి, వెలుగు నీడల మిశ్రమంలో నిల్చొని వున్న శారదను చూస్తూ లోపలకు సాగాడు.

అసలే భయంతో ముడుచుకుపోతోన్న శారద, దీనితో తెలివి కూడ తప్పిపోతుందేమోనని భయపడింది. అడుగడుగునా తన కెదురవుతూన్న యీ పరీక్షల నెలా యెదుర్కోవాలో ఆమెకు తెలీక మూర్ఛ వచ్చినంత పనైంది. ఖంగారుగా మెట్లు దిగి నడవసాగింది.

లోపలకు వెడుతూన్న వ్యక్తి, ఏదో అనుమానం లాగా వెనక్కు తిరిగి వచ్చాడు చీకట్లో కలవబోతూన్న ఆమెను చూస్తూ "శారదా"అని పిల్చాడు.

నడుస్తూన్న శారద గుండె ఆగిపోయినంత పనైనా నడక జోరు మాత్రం హెచ్చింది. అది గమనించిన అతని అనుమానం బలపడింది. వెంటనే ముందుకు పరుగెట్టి వెళ్ళి ఆమె చేయి పట్టుకొని ఆపాడు. తప్పదన్నట్లు శారద అతని ముఖంలోకి చూసింది.

"ప్రభాకర్!" ఒక్కొక్క అక్షరమే వెలువడింది. ఒకనాడు తన ప్రేమను తృణీకరించిన ప్రభాకర్.

సందేహ నివృత్తి కాగానే తన చేతిలో వున్న ఆమె చేయి వేడిగా వుందని గ్రహించాడు ప్రభాకర్. వాడిపోయిన ఆమె ముఖంలోకి పరీక్షగా చూస్తూ—

"ఏవిటి శారదా అలా ఆశ్చర్యపోతున్నావ్! ఆ పని చేయాల్సింది నేను" అన్నాడు.

"అబ్బే! ఏం లేదు. అనుకోకుండా..."

"ఇన్నేళ్ళ తర్వాత యిలా కలుసుకున్నామూ!" ఆమె మాటలు పూర్తి చేసి గలగలా నవ్వాడు అప్రయత్నంగానే శారద కూడ నిరసంగా నవ్వింది.

"బైదిబై యీ వూళ్ళో తెలిసిన వాళ్ళెవరైనా వున్నారా!" తన అనుమానం బైట పెట్టకుండా అన్నాడు. లేదన్నట్లు తల వూపింది.

"మరి!" ఆశ్చర్యం అభినయించాడు.

"మీయింటికే వస్తున్నానని ఎందుకనుకోకూడదు"? ఎదురు ప్రశ్న వేసింది. అనవసరంగా అబద్ధం చెప్పటంలో గల అంతర్యం అతనికి బోధపళ్ళేదు.

"ఈజిట్! నేనిక్కడ వుంటున్నట్లు నీకు తెలీకపోయినా, మా యింటికి వస్తున్నావంటే...వాట వండర్!" తను పిలిచినా పలక్కుండా వెళ్ళిపోబోయిందన్న సంగతి అడుగుదామని ఆఖరు క్షణంలో వూరుకున్నాడు.

"అఫ్‌కోర్స్ యింతవరకు నేనూ అనుకోలేదు." ప్రభాకర్ భృకుటి ముడి పడింది.

"ఏమీ అనుకోకుండానే, ఎవరూ తెలియని వూళ్ళో దిగావా. కొంపదీసి మురళితో పోట్లాడి రాలేదు కదా!" అడక్కూడదనుకుంటూనే అడిగినందుకు నొచ్చుకున్నాడు.

ఔనన్నట్లు శారద తల వూపింది.

"మైగాడ్! యీ జిట్ ట్రూ! ఎందుకు దెబ్బలాడావ్?"

తనను గయ్యాళినిచేసి మాట్లాడుతూన్నందుకు శారదకు వుక్రోషం వచ్చింది

"ప్రస్తుతం ఏమీ చెప్పే మూడ్‌లో లేదు. ఇంటికి రమ్మంటావో, ఎక్కడికైనా పొమ్మంటావో చెప్పు" అభిమానంతో వుప్పొంగిన కన్నీటికి అతనికి కనబడకుండా తల ప్రక్కకు తిప్పుకొంది.

"ఐయామ్ వెరి సారీ శారదా కమాన్" అంటూ ఆమెను కారు దగ్గరకు తీసుకెళ్ళి, డ్రైవరుతో ఆమె సూట్‌కేస్‌ని డిక్కీలో పెట్టమన్నాడు.

"మరి నీ ప్రయాణం" కార్లో కూర్చుంటూ అడిగింది.

"నాట్ యింపార్టెంట్‌వన్" ముక్తసరిగా చెప్పాడు

నిద్ర పోబోతున్న పద్మావతి భర్త గొంతు విన్పించేసరికి, లేచి క్రిందకు దిగివచ్చింది ఎదురుగా ప్రభాకర్ ప్రక్కన అందమైన అమ్మాయి. వాడిన తామరపూవులా వున్న శారదను చూస్తూ ముందు సందేహించినా, తర్వాత చిర్నవ్వుతో ఆహ్వానించింది.

"ఈమె శారద. మురళి లేడూ! వాడి భార్య" భార్యకు పరిచయం చేశారు శారదతో పరిచయం లేకపోయినా మురళిని తెలిసిన పద్మముఖం విరిసింది.

"రండి. పైకి వెళ్దాం. అన్నయ్యగారు బావున్నారా?"

పద్మ అడిగిందానికి ఏం చెప్పాలో అర్థంకాక ఒకసారి ప్రభాకర్ ముఖంలోకి చూసి, తర్వాత, పద్మను చూస్తూ తలాడించింది. ఆమె చూపులోని భావాల్ని గ్రహించిన ప్రభాకర్ "పద్మా, శారదకు జ్వరంగా వున్నట్లుంది నేను డాక్టర్‌కి ఫోన్ చేసి వస్తాను. యీలోగా ఆమెకు ప్రక్క ఏర్పాటు చెయ్" అన్నాడు.

"పద్మ ప్రభాకర్ అలసట మీద అలా వుంది. నిద్రపోతే అదే తగ్గిపోతుంది" అంటూ అతన్ని

[illegible]
[illegible] నేను వెళ్ళింది శారద.

* * *

"హలో! విశాఖ ట్రంక్‌కాల్ వచ్చిందట."

కాఫీ త్రాగుతూన్న మురళి, నౌకరు చెప్పింది విని ఫోన్ దగ్గరకు నడిచి రిసీవర్ తీసుకొని,

"హలో! డాక్టర్ మురళి యీజ్ స్పీకింగ్" అన్నాడు.

"హలో! నేను మురళీ, ప్రభాకర్ని. శారదకు చాలా సీరియస్‌గా వుంది. తనలో తానేదో గొణుక్కుంటూంది. వెంటనే యిక్కడకు రా."

"వాట్! శారదకు సీరియస్‌గా వుందా! అసలు శారద అక్కడకు ఎందుకు వెళ్ళింది?"

"రాత్రి వచ్చింది. మిగిలిన విషయాలు యిక్కడకు వచ్చాక మాట్లాడుకొందాంగానీ నీవు వెంటనే బయలేరు.

"అలాగే" రిసీవర్ క్రెడిల్ మీదుంచి ఫోన్ దరిగా దానివైపు చూస్తూ నిలబడ్డాడు. చాలా సేపటి తర్వాత ఏదో నిర్ణయానికి వచ్చినవాడిలా తలపంకించి,

"రంగయ్యా! వెంటనే వూరెళ్ళాలి. బట్టలు సర్ది సూట్‌కేస్ కార్లో పెట్టు" అంటూ లోపలకు వెళ్ళాడు.

* * *

అంతా చీకటిగా వుంది. ఏమీ కన్పించడం లేదు ఆలోచిస్తూ నడుస్తూన్న శారద ఎదురుదెబ్బతగల డంతో తూలికిందపడిపోయింది. ప్రక్కనే "బున్" మని శబ్దం విన్పించగానే గుండె ఆగిపోయినంత

# ముగింపు

పనైంది. ఒక్క వుదుటున పైకిలేచి పరిగెత్త సాగింది. ఏదో భరించలేని దుర్వాసన. ఏవో వికృత శబ్దాలు. శరీరంనిండా ముళ్ళు గీసుకు పోతున్నాయ్. ఐనా లక్ష్య పెట్టకుండా, ముందుకు పరిగెత్తింది. వున్నట్టుండి ఒక్కసారిగా కాళ్ళక్రింది భూమి మాయమైంది. తాను గాలిలో తేలిపోతూంది. అగాధంలోకి పడిపోతున్నానని అర్థమైన శారద కెవ్వుమని కేక వేసి, ఏదైనా ఆధారం దొరుకుతుందేమోనని ఆశతో చేతులు చాచి అటూ యిటూ తడుమ సాగింది. ఎవరో చేయి అందించారు. 'భయంలేద'ని కనిపించని కంఠస్వరం ఎంతో ప్రేమగా పలికింది.

కాస్త వెలుతురు వచ్చింది. విభ్రాంతిచుట్టూ చూసిన శారద వణికి పోయింది. ఎటుచూసినా భయంకరాకారాలు కన్పించాయి. విశాలమైన ఎడారి. దాహంతో నోరు పిడచకట్టుకు పోతోంది అబ్బా! నోరు తెరిచింది. ఎవరో అమృతం పోస్తున్నారు తలపైకెత్తి చూసింది. వర్షం ఎక్కడ చూసినా నీళ్ళు. తను నీటిలో మునిగిపోతోంది హెల్ప్! హెల్ప్! తన గొంతు తనకే విన్పించడం లేదేం? అరుస్తూ పడిపోయింది.

కళ్ళు తెరిచి చూసేసరికి, చక్కటివుద్యానవనంలో రంగు రంగుల పూలమొక్కల మధ్య మెత్తటి పాన్పుపై పడుకొని వుంది. నీటిలో మునిగిపోతోన్న తన నెవరో రక్షించారు. ఎవరు? ఎంత ఆలోచించినా అర్థం కాలేదు. ఒక్కసారిగా పూల బాలలు పరిమళాన్ని వెదజల్లాయి. గాలులు

[illegible]
[illegible] చూస్తాయి.

* * *

కళ్ళు తెరిచిన శారదకు ఎదురుగా వున్న టేబిల్ కాలెండరు, 14వ తారీఖు చూపిస్తూ కన్పించింది. తల ప్రక్కకు తిప్పి చుట్టూ చూసిన శారదకు తనెక్కడవుందో గుర్తుకు వచ్చింది. వెంటనే తను వాల్లురోజుల క్రితం యిల్లు వదలి రావడం, తర్వాత కొవ్వూరులో దిగడం ప్రభాకర్ యింటికి రావడం గుర్తుకు వచ్చాయి. ఆమె కళ్ళు అశ్రుధారల్ని వర్షించ సాగాయి.

అలసటతో కళ్ళు మూసుకొబోయిన శారద మురళి గొంతు విన్పించడంతో ఆశగా చుట్టూ చూసింది. ఎవరూ కన్పించలేదు. భ్రమపడ్డానేమో నని అనుకొంటూన్న శారదకు మళ్ళీ అదే గొంతు విన్పించింది. యీసారి ఆ మాటలు తలనేపునున్న గదిలోంచి వస్తున్నాయని గ్రహించింది. తూలుతున్న శరీరాన్ని అదుపులో పెట్టుకోడానికి ప్రయత్నిస్తూ ఆ గది గుమ్మం దగ్గరకెళ్ళి ప్రక్కగా నిలబడి లోపలకు కొద్దిగా తల వంచి చూసింది. ఆమె గుండె ఓ క్షణం కొట్టుకోవడం మానేసింది

"అంటే నీకేమీ యిష్టం లేకుండానే నేను పిలిస్తే వచ్చానంటావా?" ప్రభాకర్ కోపంగా అడగటం విన్పించింది. లోపలకు వెళ్ళి మురళిని క్షమాపణ కోరుకోవాలనుకున్నదల్లా అక్కడే నిలబడి వినసాగింది.

"నాకు ఇంట్రెస్ట్ లేదని నేననడంలేదు. కానీ అది ప్రొఫెషనల్ యింట్రెస్ట్ మాత్రమే. నీవు కాక మరెవరు పిల్చినా, శారదకు కాక యింకే వ్యక్తికి సీరియస్‌గా వున్నా కూడ నేను వచ్చి వుండేవాణ్ణి. శారద కంప్లీట్‌గా రికవర్ అయింది. కాకపోతే కాస్త నీరసంగా వుంది. నేనిక్కడ వుండి చేసేదేమీ లేదు కూడాను."

కంటి మీద కునుకు లేకుండా నాల్గురోజుల పాటు ప్రతిక్షణం శారదను గమనిస్తూ గడిపిన మురళి, ఆమెను హాస్పిటల్లో చేర్పిద్దామని తానన్నా వొప్పుకోకుండా, తానొక్కడే యిరవైనాలుగ్గంటలూ శారద ప్రక్కనే వుండి, ఆమెను కాపాడిన మురళిని యిప్పుడెందుకిలా మాట్లాడుతున్నాడో ప్రభాకర్‌కి అర్థం కాలేదు.

రేగిపోయిన జుట్టు, నలిగిపోయిన బట్టలు మాసిపోయిన గెడ్డం ఎర్రబడిన కళ్ళతో వున్న మురళిని చూస్తూ,

"నేనడిగేది శారద ఆరోగ్యం గురించి కాదు నీతో బాటు యింటికి తీసుకెళ్ళమని అడుగుతున్నాను."

"ఎందుకని?"

"శారద నీతో ఏమీ చెప్పలేదా?"

"మేమిద్దరం కలుసుకున్నప్పుడే జ్వరంతో వుంది." అంటూ తానెలాంటి పరిస్థితిలో ఆమెను చూశాడో అవన్నీ చెప్పాడు ప్రభాకర్. మౌనంగా విన్న మురళి జేబిలోంచి ఓ నలిగిన కాగితం తీసి ప్రభాకర్ చేతికిచ్చి చదవమన్నట్టుగా చూశాడు.

డియర్ మురళీ



[illegible] చేసుకుంటే, నిన్ను పెళ్ళి చేసుకొని నేను చాలా పొరపాటు చేశాననిపిస్తోంది.

ప్రేమించిన వ్యక్తిని పెళ్ళి చేసుకోలేకపోవడం నా దురదృష్టం. కాని పెళ్ళి చేసుకున్న వ్యక్తిని ప్రేమించకపోవడమనేది నీవు చేసిన తప్పు. ప్రేమించకపోయినా కనీసం భర్తగా నీ బాధ్యతల్ని గుర్తిస్తావని యిన్నాళ్ళూ వేచి చూశాను. కట్టుకున్న దాన్ని నిర్లక్ష్యం చేసి నీ యిష్టం వచ్చినట్లు షికార్లు తిరుగుతూంటే ఇన్నాళ్ళూ చూసిచూడనట్లుగా గడిపాను. దేనికైనా ఓ హద్దంటూ వుంటుంది కదా! ఇక భర్తగా నిన్ను భరించగల సహనం నాలో లేదు.

నీ సుఖం గురించి నీవు చూసుకున్నప్పుడు, నా సుఖం గురించి నేను ఆలోచించడం పెద్ద తప్పు కాదనుకొంటాను.

ఇష్టం లేని వ్యక్తితో ఒకే యింట్లో వుంటూ కాపురం చేసేకన్నా ఆత్మహత్య చేసుకోడం చాల మంచిదని నా వుద్దేశ్యం. ఐనా నేను చావదల్చడం లేదనుకో. నిన్ను మళ్ళీ చూడవలసిన దుస్థితి ఏర్పడకుండా వుండాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ ప్రస్తుతానికి యిల్లు వదిలి వెళ్ళిపోతున్నాను

నేనెలాగూ వెళ్ళిపోతున్నాను గనుక నిర్మలను యింటికి తీసుకు వచ్చి వుంచడానికి నీకు శ్రమ వుండదనుకొంటాను.

శారద.

ఉత్తరాన్ని చదవడం పూర్తి చేసిన ప్రభాకర్ కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి.

"అసలేం జరిగింది మురళీ! నిర్మల ప్రసక్తి ఎందుకు వచ్చింది?"

"పెళ్ళయ్యేప్పటికి నేను గవర్నమెంట్ హాస్పిటల్లో జాబ్ చేస్తున్న సంగతి నీకు తెలుసు కదా!"

కిటికీ దగ్గరకు నడిచి బైటకు చూస్తూ చెప్పసాగాడు.

"పెళ్ళయిన తర్వాత నా ఏడాది వరకు బాగానే గడిచిపోయింది. ఆ తర్వాత ప్రతి చిన్నదానికీ విసుక్కోడం మొదలు పెట్టింది శారద. ప్రైవేటు ప్రాక్టీసు పెట్టమని యింట్లో రోజూ పోరుకు తీసేది. ప్రాక్టీసు పెడితే డబ్బు వస్తుంది నిజమే ఐనా, బొత్తిగా తీరుబడి వుండదు, సరదాలకూ, షికార్లకు వీలుండదు అని ఎంతగానో నచ్చచెప్పాను ఐనా ఒప్పుకోలేదు. చిన్నప్పట్నించీ జీవితంలో రాజీ పడటం అలవాటయిన వాణ్ణి కనుక, యీ విషయంలో కూడ నేనే రాజీకి వచ్చి ప్రాక్టీసు పెట్టాను.

డాక్టరన్న తర్వాత వచ్చే పేషెంట్సందరూ మగాళ్ళే వుండరు గదా ఆడవాళ్ళూ వుంటారు. నిజానికి అసలు వాళ్ళే ఎక్కువ కూడాను. నేను యింట్లో వుండగా ఎవరైనా ఆడ పేషెంట్స్ నా దగ్గరకు వస్తే ఆరోజు నానాగొడవా చేసేది. సరదాలకు వీలు దొరకదని అదివరకు నేను చెప్పిన మాట ప్రతిసారీ గుర్తుకు తెచ్చి నా సరదాలని యీవిధంగా పేషెంట్స్‌లో తీర్చుకుంటున్నానని తన అనుమానం వెల్లడించేది.


5 గంటలకు యింటికి రావాలి. ఇంట్లో వుండగా పేషెంట్ దగ్గర్నుంచైనా ఫోన్ కాల్ వస్తే నాకు తెలియనిచ్చేదికాదు. మరునటి రోజు హాస్పిటల్‌కి వెడితే 'నిన్న నాకు ఫోన్ చేసినట్లు నేనింట్లో లేనని శారద చెప్పినట్లు' పేషెంట్సు చెప్పేవారు. అలా చేయవద్దని ఎన్నోసార్లు చెప్పాను. ఐనా వినేదికాదు.

ఒక్కోరోజు యింటికి వచ్చేసరికి చాలా పొద్దుపోయేది. ఇక ఆరోజు సత్యాగ్రహాలు, సహాయ నిరాకరణాలూ మొదలు. నాకు బైట చాలా మందితో సంబంధమున్నట్లుగా సూటీపోటీ మాటలనేది. వినీవిననట్లు వూరుకునేవాణ్ణి. ఓసారి ఎంత కోపం వచ్చిందంటే నిజంగా తను అన్నంత పనీ చేద్దామని అనిపించింది.

ఇప్పుడంటే ప్రాక్టీస్ పెరిగి మరో డాక్టర్ని పెట్టుకున్నాను కానీ అప్పట్లో నేను ఒక్కణ్ణే కదా! కొత్తగా ప్రాక్టీసు పెట్టడం—పేషెంట్స్‌తో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి వచ్చేది. పిలిచినవాళ్ళ యిళ్ళకు వెళ్ళవలసి వచ్చేది. సాయంత్రం 5 గంటలకే యింటికి రావాలంటే ఎలా కుదురుతుంది.

నాల్గునెల్ల క్రితం ఓరోజు సాయంత్రం యింటికి వద్దామని బయల్దేరుతూండగా "వాళ్ళ అమ్మగార్కి సీరియస్‌గా వుందని చెప్తూ ఓ ముసలి వాడు వచ్చాడు. వెంటనే వాడితో వెళ్ళాను. ఆ పేషెంటెవరో తెలుసా! నిర్మల. ఆమెను చూసి నేను ఆశ్చర్యపడ్డంతగా నన్ను చూసి తనూ ఆశ్చర్యపోయింది. కాలేజీలో లెక్చరరుగా పని చేస్తోందట. ట్రాన్స్‌ఫరయితే రెండువారాల క్రితమే ఆ వూరు వచ్చిందట.

గుండెల్లో నొప్పి, తరచుగా జ్వరం వస్తున్నయ్యని చెప్పింది. అనుమానం వేసి ఎక్స్‌రే తీశాను. చాలా ఎడ్వాన్స్‌డ్ కండిషన్‌లో వుంది టి. బి. ఆమె చేత

## No. 46: 18 CLUES

1. The Year of retirement can and should mean admission into a world of new **Activities / Opportunities.**
2. A sense of **Authority / Duty** is useful in work, but offensive in personal relations.
3. Nobody can live in society without **Compromises / Conventions.**
4. All living species are by nature **Conservative / Inquisitive,** since only what is known and understood is safe
5. Through most of man's history the counterpart of war, civil disorder, famine, or other cosmic disaster has been **Corruption / Inflation**
6. Intelligence alone is **Dangerous / Superfluous** if it is not subject ed to the intuitive or rational perception of moral values.
7. Calmness of mind is not for him who neglects **Duty / Reality**
8. Men must see a purpose in their **Efforts / Hearts**
9. **Equality / Personality** is the focus of individual freedom and social development.
10. Influencing people's **Feelings / Leanings** is much more difficult than giving them knowledge.
11. **Graft / Guilt** and fear are the disintegrators of a man's Consciousness or of a society's culture
12. For every living species, **Growth / Strength** is a necessity of survival.
13. It is not Nature which is incoherent but man who is **Ignorant / Impatient.**
14. As economic conditions modify social conditions, the nature of **Moral / Political** life is indirectly affected
15. By the very nature of things the search of man for **Peace / Perfection** is never likely to end
16. That peace immediately follows **Renunciation / Repentance** is selfevident
17. To appreciate fully a work of art we require nothing but **Sensibility / Sensitivity.**
18. It is the human **Will / Zeal** that ultimately triumphs

# ముగింపు

మూడు నెలలు సెలవు పెట్టించి, ట్రీట్‌మెంటివ్వ సాగాను. అందుకోసం ప్రతిరోజూ వాళ్ళ యింటికి వెళ్ళవలసి వచ్చేది.

ఈ విషయం ఎలా తెలిసిందోగానీ నన్ను నిర్మల దగ్గరకెళ్ళవద్దని ఆంక్ష పెట్టింది శారద. అలాగే నని రెండువారాలు వెళ్ళలేదు తర్వాత మళ్ళీ తీవ్రంగా నొప్పి వస్తే వెళ్ళాల్సి వచ్చింది. తను ఎక్కువకాలం బ్రతకదనీ బ్రతికినీ నాల్గురోజులూ తనను చూసిపోతూండమనీ నిర్మల అడిగింది ఆరెండు వారాలూ ఆమె టాబ్లెట్స్ వేసుకోలేదని తెలిసింది. అలాటి కండిషన్‌లో ఎవరికి తెలీని పేషెంట్‌నే ఎంతో జాగ్రత్తగా చూస్తాము కదా! అలాటిది ఒకప్పుడు ప్రాణంగా ప్రేమించిన వ్యక్తిని చూస్తూ చూస్తూ నిర్లక్ష్యం చేయడం నాకిష్టం లేకపోయింది. అప్పట్నించీ రెగ్యులర్‌గా వెళ్ళసాగాను. ఇంట్లో రోజూ పెద్ద గొడవ జరిగేది ఓ రోజున చెయ్యి చేసుకోవాల్సిన పరిస్థితి కూడ ఏర్పడింది. నిర్మల దగ్గరున్నంత సేపూ కొంచెం సేపే ఐనా ప్రశాంతంగా వుండేది. ఒకనెల క్రితం మళ్ళీ ఎగ్జామిన్ చేశాను ఆశించినంతగా రెస్పాన్స్ కన్పించలేదు. స్పెషలిస్టుకి చూపించాను. మెంటల్ వర్రీస్ వున్నయ్యేమో కమక్కోమన్నాడు. అన్నాళ్ళూ ఆ ఆలోచన రానందుకు నిందించుకొన్నాను ఒకవేళ ఆమె మానసికంగా బాధపడుతోంటే దానికి కారణం ఎవరు? నీకు ప్రత్యేకించి చెప్పక్కరలేదు కదా!

రోజంతా ఏం చేస్తూంటుందని వాళ్ళ పని మనిషిని రహస్యంగా అడిగాను. కిటికీలోంచి బైటకు చూడ్డం, లేకపోతే పుస్తకాలు చదువుతూ వుండేదిట విచారంగా వుంటుందని కూడ చెప్పాడు ఆమె చదివే పుస్తకాలు చూశాను అన్నీ ఫిలాసఫీకి సంబంధించినవే. నాకు అనుమానం కల్గకుండా వుండటానికి ఆమె నేను వున్నంతసేపూ అలా సరదాగా వుండేదని అర్థమైంది

చివరకు ఆపరేషన్ చేయడానికి నిశ్చయించి ఆమెతో చెప్పాను. ముందు ఒప్పుకోలేదు. తర్వాత నీ 'యిష్టం' అని అంది. పదిరోజుల క్రితమే ఆపరేషన్ చేశాను. సక్సెసయింది. తర్వాత నాల్గు రోజులు పాటు హాస్పిటల్లోనే వుంచి ఐదోరోజున యింటికి పంపాను.

ఆరోజు సోమవారం. శారద బర్త్‌డే. తొందరగా రమ్మని హాస్పిటల్‌కి వచ్చేప్పుడు చెప్పింది. సాయంత్రం 5 గంటలకు బజారు వెళ్ళి శారదకు రింగ్ కొని, హాస్పిటల్ మీదుగా వస్తూంటే నిర్మల వాళ్ళ నౌకరు కన్పించి ఆమెకు సీరియస్‌గా వుందని చెప్పాడు. వెంటనే డ్రైవరుని యింటికి పంపాను యీ విషయం శారదకు చెప్పమని.

నేను నిర్మల వాళ్ళ యింటికి వెళ్ళేసరికి నిర్మల స్పృహలో లేదు. వెంటనే హాస్పిటల్‌కి తీసుకొని వచ్చి, ఆక్సిజన్ ఎక్కించే ఏర్పాట్లు చేశాను. రాత్రి పదిగంటలకు కాస్త తనకు స్పృహ వచ్చింది. వాళ్ళమ్మ గారి అడ్రసు యివ్వమని అడిగాను. నీర్సంగా నవ్వి డ్రాయర్ సొరుగులో ఓ కవరు వుందనీ అందులో వుంటుందనీ చెప్పి అలసటగా కళ్ళు మూసుకొంది.. వాళ్ళ నౌకరుని పంపి ఆ కవరు తెప్పించాను. అందులో నాకో చిన్న లెటరూ వున్నాయ్. వాళ్ళమ్మగారు పోయి రెండు సంవత్సరాలైందనీ, తను ఒకవేళ మరణించేట్లయితే తన అంత్యక్రియలు నేనే చేయాలనీ, తన బంధువులనే వాళ్ళనెవరికీ యీ విషయం తెలియజేయరాదనీ, నాకు రాసిన వుత్తరం అది నాకళ్ళు తెరుచుకున్నాయ్. కానీ అప్పటికే నిర్మల కన్ను మూసింది."

శ్రద్ధగా వింటూన్న ప్రత్యక్ష పరోక్ష శ్రోతలు ముగ్గురూ వులిక్కి పడ్డారు

"అంటే ఆమెకు .."సగంలోనేఆపాడు ప్రభాకర్.

"పెళ్ళికాలేదు అంతకంటే యీ అసమర్థుడి మీద మమత చంపుకోలేక ఆమె అవివాహితగా వుండిపోయిందంటే సరిపోతుంది.

మురళి కంఠం జీరపలికింది. దుఃఖాన్ని మింగుకొంటూ,

"అవసరమైన ఏర్పాట్లు చేయించమని నర్సులతో చెప్పి యింటికి వచ్చాను ఇంట్లో అడుగు పెట్టేసరికి, శారద, వేణూ కలిసి వూరెళ్ళినట్లు చెబుతూ డ్రైవరు యీ లెటరు నా చేతి కిచ్చాడు" అని చెప్పాడు.

వింటూన్న శారదకు మైకం కమ్ముతున్నట్లని పించింది "హే భగవాన్! ఏమిటి!" అనుకొంటూ గోడను గట్టిగా పట్టుకొంది.

"ఒక్కసారిగా ప్రపంచం మీద విరక్తి పుట్టింది. ప్రాక్టీసు మానివేద్దామనిపించింది. లేదా కొన్నాళ్ళ పాటు తీర్థయాత్రలు చేసి రావాలనిపించింది. డాక్టరు రాజు వారంరోజుల్లో వస్తానని చెప్పి వెళ్ళాడు. ముందు నీ ఫోన్ కాల్ విన్నాక రాకూడదని అనుకున్నాను. సీరియస్‌గా వుందని చెబితే వచ్చాను.

శారద తనంత తాను తిరిగివచ్చినా ప్రయోజనం వుండదు. తాను చేసిన పని మర్చిపోయినా, తను రాసిన లెటరులోని విషయాలు మర్చిపోలేను నేనంటే తన కెంత అసహ్యమో అందులోని ప్రతి అక్షరమూ చెబుతోంది.

జరిగిందంతా మర్చిపోవాలని ప్రయత్నిస్తున్నాను. మర్చి పోకపోతే యీ బాధ నన్ను నిలువునా దహించ వేయగలదు. శారద యింటికి తిరిగి వస్తే తనను చూస్తూ యీ బాధ మరచిపోవడం ఎలా సాధ్యమవుతుంది.

నేను నిజంగా తప్పు చేస్తే కొంతలో కొంత సరిపెట్టుకోగలిగే వాడ్నేమో! కానీ యిప్పుడు.. యిప్పుడు . ఇక ప్రయోజనంలేదు.

తనతో కలిసి వుండటమనేది అసహ్యకరమైన విషయంగా అనిపిస్తోంది

ఇప్పుడు చెప్పు. నేనెందుకు శారదను క్షమించాలి? ఎందుకు తనను యింటికితీసుకువెళ్ళాలి?"

ఏం మాట్లాడాలో తెలీక మౌనంగా నిలబడి పోయారు పద్మావతీ ప్రభాకర్‌లు.

"గుడ్‌బై" చెప్పి గది బైటకు నడిచిన మురళి క్రింద పడివున్న శారదను చూడగానే, అతను తెలీకుండా "శారదా" అని అరిచాడు.

ఆ కేక విని బైటకు వచ్చిన పద్మావతీ ప్రభాకర్‌లకు, స్పృహ లేని శారదను రెండు చేతుల్లోకీ ఎత్తుకొని మంచమ్మీద పడుకోబెడుతూన్న మురళి కన్పించాడు. ●